సర్వేపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటాం

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, నవంబర్ 8 : సమగ్ర ఇంటింటా సర్వేలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఐడీవోసీ కార్యాలయం నుంచి జిల్లా నోడల్ అధికారి, నియోజకవర్గ ప్రత్యేక, మండల ప్రత్యేక అధికారులు, డీఈవో, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే నిర్వహణకు నిర్దేశించిన ఫార్మాట్ ఫారాలు మండలాలకు సరఫరా చేశామని, నవంబర్ 9వ తేదీ నుంచి సర్వే ప్రారంభమవుతుందన్నారు. ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర ఇంటింటి సమాచారం సేకరణ చేయాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన ఫారాల్లో మాత్రమే వివరాలు నమోదు చేయాలని, ఎలాంటి డూప్లికేట్ ఫారాలను అనుమతి లేదని తెలిపారు. ప్రతి రోజు 20ఇండ్లు సర్వే చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సన్నద్ధతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీసీలో కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్‌సింగ్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీవో బాబూరావు, డీపీవో నారాయణరావు, బీసీ సంక్షేమ అధికారి శైలజ, డీఈవో రాజేందర్, మండల, మున్సిపల్ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపులు

ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం 2025లో భాగంగా 1 జనవరి 2025 నాటికి 18 యేళ్లు నిండిన ప్రతి ఒక్కరూ నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ నెల 9,10 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఓటరు జాబితాలో మార్పునకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

మావోయిస్టుల కదలికలపై నిఘాపెంచాలి

- ఎస్పీ డాక్టర్ శబరీష్
- పేరూరు పీఎస్‌లో ఆకస్మిక తనిఖీ

పోలీసులకు సూచనలు చేస్తున్న ఎస్పీ డాక్టర్ శబరీష్

వాజేడు, నవంబర్ 8 : మావోయిస్టుల కదలికలపై నిఘా పెంచాలని ఎస్పీ డాక్టర్ శబరీష్ పోసులకు సూచించారు. పేరూరు పోలీసు స్టేషన్‌ను శుక్రవారం ఆయన వార్షిక తనిఖీలో భాగంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్, ఆయుధాలతోపాటు సిబ్బంది వైపుణ్యాన్ని పరిశీలించారు. పలు రికార్డులను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. కేసుల నమోదు, వాటి పురోగతిపై ఆరా తీశారు. ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్‌తోపాటు సిబ్బందికి పలు సూచనలను చేశారు. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. పేరూరు పోలీసు స్టేషన్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దును కలిగి ఉన్నందున అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా పెంచాలని సూచించారు. గంజాయి రవాణాను నియంత్రించాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. విధులపై నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎస్పీ డీసీఆర్‌బీ రాములు, వెంకటాపురం సీఐ బండారు కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్, గంజాయిపై పటిష్ట నిఘా..

- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే
- జిల్లా కేంద్రంలో సీసీఎస్ ప్రారంభం

సీసీఎస్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ కిరణ్‌ఖరే

భూపాలపల్లి రూరల్, నవంబర్ 8 : గంజాయి, డ్రగ్స్, అర్థిక నేరాలు, దొంగతనాలు, ప్రభుత్వ నిషేధిత అక్రమ వ్యాపారాల నియంత్రణే లక్ష్యంగా సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌ను జిల్లా కేంద్రంలో ప్రారంభించినట్లు ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్మ్డ్ రిజర్వు ప్రధాన కార్యాలయ సమీపంలో సీసీఎస్‌ను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేరగాళ్లు ఎప్పటికప్పుడు నేరం చేసే విధానాన్ని మారుస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యలు తలెత్తితే ప్రజలు పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. సీసీఎస్‌లో ప్రస్తుతం ఒక సీఐ, ఇద్దరు ఎస్సైలు, హెడ్ కాన్స్టేబుల్, కానిస్టేబుళ్లు ఉన్నారన్నారు. అనంతరం సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌లో ఎస్సీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఆపరేషన్) బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సీఐ నరేశ్‌కుమార్, ఎస్సీ ఇన్‌స్పెక్టర్ వసంత్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు కిరణ్, నగేశ్, రత్నం, సీసీఎస్ ఎస్సైలు రమేశ్, సాంబ మూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానికులకే అంగన్‌వాడీ పోస్టు కేటాయించాలి

ఏటూరునాగారం, నవంబర్ 8 : మండల కేంద్రంలోని మానసపల్లి అంగన్‌వాడీ సెంటర్-1లో ఖాళీగా ఉన్న కార్యకర్త పోస్టులో బదిలీపై ఒకరిని నియమించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోస్టును ఖాళీ ఉన్నట్లుగా అధికారులు ప్రకటించకుండా బదిలీపై నియమించడం సరైంది కాదని కేంద్రం వద్ద మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కార్యకర్త గోబ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ సెంటర్‌కు తాళం వేశారు. ఈ సెంటర్ పరిధిలో ఎస్సీలు ఎక్కువగా ఉన్నారని, వారికి అవకాశం ఇవ్వకుండా బదిలీలతో భర్తీ చేయడం ఏంటని ప్రశ్నించారు. వివిధ సంఘాలకు చెందిన నాయకులు గంపల రవి, నెగరకంటి సురేశ్, రవి, ఎల్లయ్య, ఎర్ర ముత్తయ్య, సారయ్య, గద్దల రాము, మహిళలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED HELPERS
jobs Apply Now!
★హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు
''హెల్పర్లు'' కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు.
No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565



ఎడపల్లి రహదారి పక్కన కొండ చిలువ

ఎడపల్లిలో కొండ చిలువ

మహదేవపూర్, నవంబర్ 8 : మండలంలోని ఎడపల్లి, కుదురుపల్లి గ్రామాల మధ్యగల ప్రధాన రహదారి పక్కన ఓ భారీ కొండ చిలువ శుక్రవారం ప్రత్యక్షమైంది. దీంతో అటుగా వెళ్లే వాహనదారులు, సమీప గ్రామ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కొండచిలువలు గ్రామాల్లోకి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో సౌలత్‌లు కల్పించాలి

- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ
- చిట్యాలలో సీసీఐ కొనుగోలు కేంద్రాల తనిఖీ

పత్తి కొనుగోలు కేంద్రంలో తేమశాతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

చిట్యాల నవంబర్ 8 : సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియన్) కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మండల కేంద్రం పరిధిలోని బాలమురుగన్ కాటన్ ఇండస్ట్రీ, శాంతినగర్ సమీపంలోని ఆంజనేయ కాటన్ ఇండస్ట్రీలో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పత్తి నాణ్యత, మిల్లుల్లో ఏర్పాటు చేసిన వసతులు, వేయింగ్ బ్రిడ్జి వివరాల నమోదును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పత్తిని విక్రయానికి వచ్చే సందర్భంలో వ్యవసాయ లేదా రెవెన్యూ శాఖల నుంచి జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు. ఏదైనా ఇబ్బంది కలిగితే 'కాట' యాప్‌లో చాటింగ్ ద్వారా రైతుల సమస్యలను తెలియజేయాలని తెలిపారు. పత్తి విక్రయించిన రైతులకు స్వల్ప వ్యవధిలోనే డబ్బును వారి ఖాతాలో జమ చేయనున్నట్లు చెప్పారు. అంతకుముందు మిల్లులో రైతులతో మాట్లాడి ధర, విక్రయ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. మిల్లులో ప్రవేశం మొదలు తేమ శాతం పరీక్ష పరిశీలన, తూకం, విక్రయం ధర, రైతుల వేలిముద్రతో కూడిన ఆధార్ అనుసంధానం, ఓటీపీ విధానాన్ని కంప్యూటర్‌లో ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడి రైతులకు ఎన్ని రోజుల్లో డబ్బులు ఖాతాల్లో జమ అవుతున్నాయని తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ హేమ, చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, మార్కెట్ సెక్రెటరీ కనక శేఖర్, సీసీఐ అధికారులు, రైతులు ఉన్నారు.

హార్వెస్టర్ యజమానులకు అవగాహన

వెంకటాపురం(నూగూరు)/తాడ్వాయి/వాజేడు, నవంబర్ 8 : మండలకేంద్రంలోని రెవెన్యూ కార్యాలయాల్లో తహసీల్దార్లు లక్ష్మీరాజయ్య, గిరిబాబు, వీరభద్రప్రసాద్‌లు స్థానిక వ్యవసాయ అధికారులు, హార్వెస్టర్ యజమానులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. వరికోతలో ధరలు అందరికీ ఒకేలా తీసుకోవాలన్నారు. ట్రైర్ల బండికి ఎకరానికి రూ.2200, చైన్ బండికి రూ.3వేలు గంటకు ధర నిర్ణయించారు. వరికోత మిషన్ ఉపయోగించే సమయంలో బ్లోయర్ ఆన్‌లో ఉండేలా చూసుకోవాలన్నారు. మిషన్ ఆర్‌పీఎమ్ (రేవల్యూషన్ పర్ మినిట్) 18లో ఉండాలని, గేర్ స్నాట్ 2నుంచి బీ 1లో పెట్టి వరికోతను పూర్తి చేయాలని సూచించారు. పలు నిబంధనలతో కూడిన కరపత్రాలను యజమానులకు అందించారు. ఎస్సైలు తిరుపతిరావు, శ్రీకాంత్‌రెడ్డి, రుద్రారపు హరీశ్, వాజేడు ఇన్‌చార్జి వ్యవసాయశాఖ అధికారి ముంజ మహేశ్, నాయబ్ తహసీల్దార్ రాహుల్‌చంద్ర వర్మ, గిర్దావర్ కుమారస్వామి, ఏఈవో హరీశ్, సొసైటీ సీఈవో సోమసత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

వాజేడు, నవంబర్ 8 : రాష్ట్ర స్థాయిలో గిరిజన సంక్షేమశాఖ(ఐటీడీఏ) ఊట్నూరులో 5వ వార్షిక తెలంగాణ రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడల్లో మండలంలోని పెద్దగొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మోడెం వైష్ణవి హై జంపు విభాగంలో, పదో తరగతి విద్యార్థిని కాక రూపకళ కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ద్వితీయస్థానంలో నిలిచారు. విద్యార్థులను శుక్రవారం హెచ్‌ఏం ఇర్ప కేశవరావుతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో రోజారాణి, తిరుపతమ్మ, బుచ్చిబాబు, కృష్ణయ్య, రామారావు, సతీశ్‌కుమార్, కవిత, బుచ్చయ్య, భారతి, ఉమాదేవి, గౌతమి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడలకు కాటాపురం విద్యార్థులు

తాడ్వాయి, నవంబర్ 8 : కాటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉమ్మడి జిల్లా వాలీబాల్ క్రీడలకు ఎంపికయ్యారు. వెంకటాపురం మండలంలో ఈనెల 7న జరిగిన ఎస్‌జీఎఫ్ఐ ములుగు జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడలు నిర్వహించగా పాఠశాలకు చెందిన గొప్ప వినయ్, జశ్వంత్‌లు 14 యేళ్ల విభాగంలో ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను ఉపాధ్యాయులు బాణాల సుధాకర్, సక్రునాయక్, అక్బర్‌పాషా, జీవన్‌లాల్, పాపారావు, రాజేశ్, శ్రీదేవి, జైపాల్, సామ్సన్, సమ్మయ్య, మోహన్‌లు అభినందించారు.

మత్స్య సొసైటీలకు ఉచిత చేప పిల్లల పంపిణీ

గణపురం, నవంబర్ 8: మండలకేంద్రంతోపాటు ధర్మారావుపేట, బస్వరాజుపల్లి, చెల్పూర్, కొండాపూర్, కర్కపల్లి సొసైటీలకు రూ.8 లక్షల విలువగల రవ్వు, బొచ్చే, బంగారుతీగ జాతికి చెందిన చేప పిల్లలను జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాశ్ ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు ఆకుల సుభాష్, జిల్లా డైరెక్టర్ చాడ కృష్ణస్వామి, మహాసభ మండల అధ్యక్షుడు బోయిని సాంబయ్య, మత్స్యశాఖ చైర్మన్‌లు మల్లవేణి రాజు, నీరటి రాయమల్లు, ఆకుల రాజయ్య, ఎదబోయిన వెంకన్న, కట్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కొంతం గణపతి, డైరెక్టర్లు మునిగాల రమేశ్, పల్లెబోయిన కృష్ణంరాజు పాల్గొన్నారు.

దుబ్బగూడెంలో దొంగల బీభత్సం

కాళేశ్వరం, నవంబర్ 8 : మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని దుబ్బగూడెంలో దొంగలు బీభత్సం సృష్టించారు. రెండు రోజుల క్రితం బద్ది లక్ష్మి ఇంట్లో దొంగలు పడి 80 తులాల వెండి, అరతులం బంగారం, రూ.22వేల నగదును ఎత్తుకెళ్లారు. నాలుగు రోజుల కిందట లక్ష్మి మంచిర్యాలలోని బంధువుల ఇంటికి వెళ్లి గురువారం సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా బీరువా తాళం పగులగొట్టి ఉంది. దొంగతనం జరిగినట్లు గుర్తించింది. ఘటనా స్థలాన్ని కాళేశ్వరం ఎస్సై చక్రపాణి పరిశీలించి కేసు నమోదు చేశారు. జిల్లా ఫింగర్ ప్రింట్ బ్యూరో టీం సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం వేలి ముద్రలను సేకరించారు.

విద్యుత్ ప్రమాదాలపై అవగాహన

ములుగురూరల్, నవంబర్ 8 : కాసిందేవిపేట గ్రామంలో శుక్రవారం విద్యుత్‌శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించి విద్యుత్ ప్రమాదాలపై రైతులకు అవగాహన కల్పించారు. మోటర్లకు కేపాసిటర్లు అమర్చి వాటి వలన కలిగే ఉపయోగాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకట్‌రెడ్డి, సబ్ ఇంజినీర్ హరీశ్, ఎల్ఐ రాందమ్, లైన్‌మెన్ జీవన్, ఏఎల్ఎం రాజేశ్వర్‌రావు, కట్టర్ గణేశ్, రైతులు వెంకటేశ్వర్‌రావు, రంజిత్, రమేశ్, శ్యామ్, మహిపాల్, రాజు, మహేందర్, స్వామిరావు, సుధాకర్‌రావు, విజేందర్, అమ్జద్‌పాషా పాల్గొన్నారు.

'బ్యాంకుల్లో దళారీ వ్యవస్థను అరికట్టాలి'

టేకుమట్ల, నవంబర్ 8 : మండలకేంద్రంలో యూనియన్ బ్యాంక్, ఏపీ జీవీబీలో కొనసాగుతున్న దళారీ వ్యవస్థను అధికారులు అరికట్టి లబ్ధిదారులకు న్యాయం చేయాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారెపల్లి మల్లేశ్ డిమాండ్ చేశారు. ఖాతాదారులకు, రైతులకు రుణాలు ఇప్పిస్తామని కమీషన్లు తీసుకుంటున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆకునూరి జగన్, కసరవేని కుమార్, కోనంకి ఆదామ్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి : డీఎంహెచ్‌వో

మంగపేటలో రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

ఏటూరునాగారం/తాడ్వాయి/మంగపేట, నవంబర్ 8 : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్‌రావు సూచించారు. ఏటూరునాగారంలోని సామాజిక వైద్యశాల, తాడ్వాయి, మంగపేటలోని పీహెచ్‌సీలను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానల్లోని పలు విభాగాల ద్వారా రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఏటూరునాగారం నవజాత శిశువు సెంటర్‌లోని చిన్నపిల్లల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రక్త నిధుల రికార్డులను పరిశీలించారు. తాడ్వాయిలో శుక్రవారం ఒకే రోజు రెండు సాధారణ ప్రసవాలు చేసిన సిబ్బందిని అభినందించారు. మంగపేట మండలంలోని తిమ్మంపేటలో ఇటీవల ఓ ఆర్ఎంపీ సూచన మేరకు గర్భ నిరోధక మాత్రలు వాడి అనారోగ్యం పాలైన మహిళ విషయాన్ని ప్రస్తావిస్తూ సిబ్బందికి సూచనలు చేశారు. జిల్లా మాత శిశు సంరక్షణ, పోషాకాహార ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీకాంత్, వైద్యులు ప్రసాద్, గౌతం, అనీల్, తాడ్వాయిలో వైద్యాధికారులు చిరంజీవి, మౌనిక, రాయినిగుడెం వైద్యాధికారి ప్రసాద్ డెమో, సంపత్, డీపీఎంవో సంజీవరావు, పబ్లిక్ హెల్త్ నర్స్, స్టాఫ్ నర్సులు, మంగపేటలో వైద్యాధికారి గౌతమ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దొంగల ముఠా అరెస్టు : చోరీ సొత్తు స్వాధీనం

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 8 : వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగల ముఠాను పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి వివరాలను సీఐ బండారి కుమార్ పోలీస్టేషన్‌లో వెల్లడించారు. ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన జూపాక ప్రశాంత్, అదే మండలం లంబడిగూడెం తండాకు చెందిన గార ప్రవీణ్‌తోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి జిల్లా నర్సిపట్నం మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన కత్తి రాజులు ముఠాగా ఏర్పడ్డారు. తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి రాత్రి సమయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడ్డారని తెలిపారు. గురువారం మండలకేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా కనిపించగా వీరిని విచారణ చేయగా దొంగతనాలు చేసిన విషయాన్ని వెల్లడించారని అన్నారు. వారి నుంచి జత బంగారం కమ్మలు, మూడు ఉంగరాలు, ఒక జత వెండి పట్టీలు, మూడు స్మార్ట్ ఫోన్‌లతోపాటు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఆయన వెంట ఎస్సై తిరుపతిరావు, సిబ్బంది ఉన్నారు.

గొల్లగుడి ధ్వంసం కేసులో కొనసాగుతున్న దర్యాప్తు

డీఎస్పీ రవీందర్

వెంకటాపూర్, నవంబర్ 8 : పాలంపేట గ్రామంలోని గొల్లగుడి పైకప్పు ధ్వంసం కేసులో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర దర్యాప్తు కొనసాగుతుందని ములుగు డీఎస్పీ రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 22న పురావస్తు శాఖ అధికారి చెన్నబోయిన కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసి ఈ నెల 6న నలుగురు నిందితులను అరెస్టు చేశామన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బయ్యారం గ్రామానికి చెందిన జాగిరి నరేశ్, పులి గౌతమ్, నలుబోతుల ఎర్రయ్యతో పాటు గుర్రంపేట గ్రామానికి చెందిన రాయబారు ఆగయ్యను అరెస్టు చేసి అదే రోజు ములుగు కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు. ఇంకా ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలో పట్టుకుంటామన్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరుగుతుందని, ఇలాంటి ఘటనలు చేసే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు. సమగ్ర విచారణ పూర్తయ్యే వరకు ఎలాంటి అపోహలను ప్రచారం చేయవద్దని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

'ఆరు గ్యారెంటీలతో ఆదివాసీలకు అన్యాయం'

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 8 : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీల వలన ఐదో షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర నర్సింహామూర్తి అన్నారు. శుక్రవారం ఒంటిమామిడి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరుగ్యారెంటీల పేరుతో షెడ్యూల్ ఏరియాలో గిరిజనేతరులకు రక్షణ కల్పిస్తున్నదని తెలిపారు. కుల గణనతో అక్రమ వలసదారులను క్రమబద్ధీకరించే విధంగా ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అన్నారు. కుల గణనను ఏజెన్సీలో రద్దు చేసేందుకు తహసీల్దార్ కార్యాలయాలను ముట్టడిస్తున్నామని, ఆదివాసీలు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు నాగరాజు, రాజేశ్, బాబు, నారాయణ, గోపీనాథ్, పోతురాజు ఉన్నారు.

సర్వేపై అవగాహన ఫారాల పంపిణీ

సర్వే ఫారాలు పంపిణీ చేస్తున్న ట్రస్టు నిర్వాహకులు

ఏటూరునాగారం, నవంబర్ 8 : సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక రాజకీయ కులగణన సర్వేపై పీఆర్ఆర్ యూనిటి చారిటీ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం నమూనా ఫారాలను మండల కేంద్రంలో ఇంటింటా పంపిణీ చేశారు. ఎన్యుమరేటర్లు అడిగే ప్రతి అంశాన్ని నమూనా ఫారంలో పొందుపర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగానే అన్ని వివరాలను సిద్ధంగా పెట్టుకునే విధంగా ఈ నమూనా ఫారాల్లో పొందుపర్చినట్లు పీఆర్ఆర్ ట్రస్టు నిర్వాహకులు మడుగూరి నాగేశ్వర్‌రావు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో వీటిని పంపిణీ చేసేందుకు పదివేలు ప్రతులను ముద్రించినట్లు ఆయన తెలిపారు. పంపిణీ కార్యక్రమంలో చారిటి సభ్యులు, యువకులు, భిక్షపతి, పాలకుర్తి శ్రీనివాస్, వెలకుర్తి శ్రీనివాస్, మడుగూరి శ్రీనివాస్, మంతెన శంకర్, కుంట భిక్షపతి, శివ పాల్గొన్నారు.

ములుగులో రాష్ట్ర అధ్యక్షుడికి పూలమొక్క అందిస్తున్న ఉద్యోగులు

కృష్ణకాలనీ : తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

టీజీవో రెండు జిల్లాల కార్యవర్గం ఎన్నిక

ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల అధ్యక్షులుగా సంపత్‌రావు, శైలజ

ములుగు, నవంబర్08(నమస్తేతెలంగాణ) : తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం సంపత్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షుడు జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా ఎలక్షన్ ఆఫీసర్‌గా కోల రాజేశ్‌కుమార్, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్‌గా ముసుకుంట్ల సంతోశ్ విధులు నిర్వహించగా జిల్లా కార్యవర్గాన్ని టీజీవో ఉద్యోగులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంపత్‌రావు ఎంపిక కాగా అసోసియేట్ అధ్యక్షుడిగా ములుగు ఎంపీడీవో రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా జీపీఎస్‌కుమార్, కోశాధికారిగా పాటు వైస్ ప్రెసిడెంట్-1గా డాక్టర్ కే కొమురయ్య, 2గా బీ శ్రీనివాస్, మహిళా విభాగంలో కే శిరీష, జాయింట్ సెక్రటరీ-1గా విజయభాస్కర్‌రెడ్డి, 2గా జితేందర్‌రెడ్డి, 3గా శైలజ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీకాంత్, పబ్లిసిటీ సెక్రటరీగా డీపీఆర్వో రఫిక్, ఆఫీస్ సెక్రటరీగా ఎంపీవో రహీమోద్దీన్, కల్చరర్ సెక్రటరీగా జీ రాజ్‌కుమార్, స్పోర్ట్స్ అండ్ గేమ్ సెక్రటరీగా జే రంజిత్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్-1గా దేవేందర్‌రావు, 2గా డీ రాజు, 3గా ఎస్ విద్యాసాగర్, 4గా మాధవి శీతల్, ఉపాధ్యక్షులుగా డీపీవో దేవరాజు, వెంకటాపూర్ ఎంపీడీవో ఎం రాజు, ఎస్ వెంకటరమణ, బీ లక్ష్మణ్‌నాయక్, జాయింట్ సెక్రటరీలుగా అప్పాల నాయుడు, యశ్వంత్, దుర్గారావు, శంకర్, జవహార్‌రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా డాక్టర్ బీ బాలయ్య, డాక్టర్ బీ నర్సింహ, టీ సారంగపాణి, కల్చరర్ సెక్రటరీలుగా డాక్టర్ రహీమ్ అహ్మద్, ఆర్ రాజేశ్వర్‌రావులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర, జిల్లా నాయకులు ఉపేందర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, రామారావు, మురళీధర్‌రెడ్డి, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

భూపాలపల్లి అధ్యక్షురాలిగా శైలజ

కృ